తీరొక్కపూల పండుగ

■ ఉత్సాహంగా బతుకమ్మ సంబురాలు

■ పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి బీరం విజయమ్మ

■ బతుకమ్మ ఆటపాటలతో మహిళల సందడి

కొల్లాపూర్, అక్టోబర్ 22: బతుకమ్మ సంబురాల్లో భాగంగా పట్టణంలోని 6, 12వ వార్డుల్లో శని వారం రాత్రి మహిళలు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపు కొన్నారు.తీరొక్క పూలతో ఏర్పాటు చేసిన బతుకమ్మను 6వ వార్డులో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సతీ మణి బీరం విజ యమ్మ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. మహిళలు ఆమెను శాలువాకప్పి సన్మా నించారు. అలాగే 12వ వార్డులో మహిళలు పిల్లాపాపలతో కలిసి బతుకమ్మ వేడుకలను జరుపుకొన్నారు. ముందుగా బతుకమ్మను పూజించారు.

వీపనగండ్లలో బతుకమ్మను ఎత్తుకున్న బీరం విజయమ్మ

పెద్దకొత్తపల్లి: దుర్గామాతకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

దుర్గామాతను సందర్శించుకున్న ఎమ్మెల్యే బీరం

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 22: ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆదివారం దుర్గమాతను దర్శించుకున్నారు. మండలంలోని పెద్ద కార్పాముల వెన్నచర్ల, కల్వకోల్, ముష్టిపల్లి తదితర గ్రామాల్లో దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు మండల ప్రజాపై ఉండాలని ఆయన కోరినట్లు తెలిపారు. మండల ప్రజలు రైతులు ఆరోగ్యకరంగా ఉండాలని దుర్గా మాతను వేడుకున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా భక్తు లకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి ప్రసాదం అందజే శారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు చంద్రమౌలి, కిశోర్, రాజశేఖర్, బీఆర్ఎస్ మండలాధ్య క్షుడు గణేశ్‌రావు, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రాజుగౌడ్ తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు

కోడేరు, అక్టోబర్ 22: దసరా ఉత్సవాల్లో భాగంగా మండ లంలోని వివిధ గ్రామాల్లోని మండపాల్లో ఏర్పాటు చేసిన దేవీనవరాత్రి ఉత్సవాలు నిరంతరం కొనసాగుతున్నాయి. ఉత్సవాల 8వ రోజు ఆదివారం కనకదుర్గమ్మ అవతా రంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మండల కేంద్రమైన కోడేరు, నర్సాయపల్లి, ఎత్తం, జనుంపల్లి తదితర గ్రామాల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమా లను నిర్వహించారు. కోడేరులోని బీసీకాలనీలో ఏర్పాటు చేసిన మండపం వద్ద అర్చకులు రాఘవేంద్రశర్మ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ బుచ్చారెడ్డి, నాయకులు మల్లేశ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్,అక్టోబర్22: మండలంలోని కేతేపల్లి కన్యకాపర మేశ్వరి ఆలయంలో ఆదివారం దుర్గాష్టమి ఉత్సవాలు ఘనంగా జరుపుకొన్నారు. ఈసందర్భంగా ఆర్యవైశ్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బతుకమ్మలను తయారు చేసి బొడ్డెమ్మలు ఆడారు. కార్యక్రమంలో ఆర్యవై శ్యులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబురాల్లో బీరం విజయమ్మ

వీపనగండ్ల, అక్టోబర్22: నియోజకవర్గంలోని ప్రజలపై అనుగ్రహం కలిగియుండి నిత్యం కాపాడాలని కోరుతూ.. మండల కేంద్రంలో వెలిసిన దుర్గాదేవికి ఎమ్మెల్యే బీరం సతీ మణి విజయమ్మ శనివారం రాత్రి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రానికి చేరుకున్న బీరం విజయమ్మకు స్థానిక మహిళలు బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను దర్శిం చుకున్నారు. స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ ఆట పాటలో పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మ ఎత్తుకొని ర్యాలీగా కచ్చేర్ దగ్గరలోని దుర్గాదేవి మాతను దర్శించుకొని బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ.. దుర్గాదేవి అనుగ్రహం ఎల్ల ప్పుడు ఉండాలన్నారు. 5ఏండ్లుగా ఎమ్మెల్యేగా బీరం హర్ష వర్ధన్‌రెడ్డి కొల్లాపూర్ ప్రాంతానికి అందించిన సేవలను గుర్తించి సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ నుంచి బీఫాం అందించి ఆశీర్వదించడంపై కృతజ్ఞతలు తెలిపారు. కారుగుర్తుకు ఓటు వేసి బీరంను మరోసారి గెలిపించాలని ప్రజలను కోరారు. సీఎం కేసీఆర్‌ను ముచ్చటగా మూడోసారి సీఎం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్య నాయణగౌడ్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు మల్లయ్య, కోఆప్షన్ మండల సభ్యురాలు మౌలాన్‌బీ, ఎంపీ టీసీ భాస్కర్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులు కుర్మయ్య, నారా యణరెడ్డి, రజాక్, శివ, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

చిన్నంబావి, అక్టోబర్ 22: దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయాలు, మండపాల్లో కొలువుదీరిన అమ్మవారు ఎనిమిదో రోజు ఆదివారం దుర్గాదేవిగా భక్తు లకు దర్శనమిచ్చారు. మండల కేంద్రంతోపాటు మండలం లోని ఆయా గ్రామాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమి వ్వగా ఆలయ, మండపాల నిర్వాహకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. మండలంలోని పెద్దమారూర్‌లో దుర్గాదే వీగా దర్శనమచ్చిన అమ్మవారికి భక్తులు పూజలు చేశారు.

వీపనగండ్లలో మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న విజయమ్మ

కేతేపల్లిలో పూజలు చేస్తున్న ఆర్యవైశ్యులు

కోడేరు: పూజలు చేస్తున్న భక్తులు

పెద్దమారూర్‌లో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

కొల్లాపూర్‌లో 12వవార్డులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

మద్యం మత్తులో తండ్రిని చంపిన తనయుడు

కోడేరు, అక్టోబర్ 22: మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వలేదనే కక్షతో తండ్రిని తనయుడు హత్య చేసిన ఘటన మండలంలోని నాగులపల్లితం డాలో శనివారం రాత్రి చోటుచేసుకున్నది. తండావాసుల కథనం ప్రకారం.. నాగులపల్లితండాకు చెందిన మూడావత్ పాపల్ బతుకుదెరువు కోసం హైద రాబాద్‌కు వెళ్లాడు. అక్కడ భార్యతో 10రోజుల కిందట గొడవపడి ఇటీవల సొంత గ్రామానికి వచ్చాడు. ప్రతిరోజూ మద్యం తాగుతూ తండాలోనే తిరు గుతున్నాడు. శనివారం రాత్రి తల్లిదండ్రులు బిచ్చాలీ, రెడ్యానాయక్(60) ఇంట్లో ఉండగా కుమారుడు పాపల్ మద్యం తాగడానికి డబ్బులు అడి గాడు. డబ్బులు లేవని వారు చెప్పడంతో గొడవ పడ్డాడు. ఇంతలోనే తల్లి బిచ్చాలీ పక్క ఇంటికి వెళ్లి నిద్రించింది. తండ్రితో డబ్బులకు గొడవపడి దాడిచేసి ముఖంపై పిడిగుద్దులు గుద్ది టవాల్‌తో గొంతుకు చుట్టడంతో ఊపిరి ఆడక మృతిచెందాడు. వెంటనే పక్కింటిలో నిద్రిస్తున్న తల్లి దగ్గరకి వెళ్లి నాన్న పలుకుతలేడని చెప్పాడు. ఇంటికి వచ్చి చూడగా అప్పటికే రెడ్యా నాయక్ మృతిచెందినట్లు గుర్తించింది. విషయం తండా వాసులకు తెలియ డంతో కుమారుడు పాపల్ అక్కడి నుంచి పరారయ్యాడు. ఆదివారం ఉదయం తండావాసులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీఐ యాలాద్రి, ఎస్సై శేఖర్‌రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలి పారు. మృతదేహాన్ని పోస్టు మార్టం కోసం కొల్లాపూర్‌కు తరలించారు. పరా రీలో ఉన్న నిందితుని కోసం గాలిస్తుండగా మధ్యాహ్నం నాగులపల్లి సమీ పంలో పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి దుర్మరణం

కొల్లాపూర్, అక్టోబర్ 22: పట్టణానికి చెందిన ఓ యువకుడు మార్నింగ్ వాక్‌కు వెళ్లి ప్రమాదవశాత్తున ఆదివారం ఉదయం విద్యుదాఘాతానికిగురై మృతిచెందిన ఘటన కొల్లాపూర్ పట్టణ శివారులో ఎల్లూరు రహదారిలో చోటుచేసుకున్నది. పట్టణానికి చెందిన ఎండీ జిలానీ(38)రోజువారీగా మార్నింగ్ వాక్ కోసం ఎల్లూరు రహదారి వైపు వెళ్తుంటాడు. అదేరహదా రిలో ఈదమ్మ గుడికి వెళ్లే ఆర్చీ సమీపంలో రోడ్డుపక్కనే విద్యుత్ ట్రాన్స్‌ఫా ర్మర్‌కు ప్రమాదశాత్తు తాకడంతో జిలానీ అక్కడిక్కడే మృతిచెందాడు. బాట సారులు గమనించి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతుడికి భార్య, పాప సంతానం ఉన్నది. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తర లించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

హెచ్‌సీయూ సీటు పొందిన విద్యార్థినికి సన్మానం

శృతిని సన్మానిస్తున్న కేఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ కొత్త కల్యాణ్‌కుమార్

చిన్నంబావి, అక్టోబర్ 22: మండలంలోని చిన్నదగడ గ్రామానికి చెందిన విద్యార్థిని శృతి చదువులో ప్రతిభ కనబర్చి హెచ్‌సీయూ (హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ)లో ఎంఏ పొలిటికల్ సైన్స్‌లో సీటు సాధించడంపై కేఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ కొత్త కల్యాణ్‌కుమార్ ఆదివారం విద్యార్థినిని సన్మా నించారు. విద్యార్థిని శృతికి తల్లిదండ్రులు లేనప్పటికీ పట్టుదలతో చదువులో రానించడంపై కేఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానించడంతోపాటు ఆమె చదువుకు రూ.50వేల ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ సాగర్‌రావు, చిదంబర్‌రెడ్డి, రామ చందర్‌రెడ్డి, బీచుపల్లియాదవ్, రంజిత్‌కుమార్, ఎంపీటీసీలు మౌలాలి, మహదేవ్‌గౌడ్, ఉప సర్పంచ్ గంగాధర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎంజీకేఎల్ఐ కాల్వలో జమ్ము తొలగింపు

కోడేరు, అక్టోబర్ 22: మండలంలోని నర్సాయపల్లి శివారులోని ఎంజీకే ఎల్ఐ కాల్వలో పెరిగిన జమ్ముగడ్డిని ఆదివారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆగ్రామ బీఆర్ఎస్ నాయకులు సింగిల్ విండో మాజీ చైర్మన్ జంబుల బుచ్చారెడ్డి ఆధ్వర్యంలో తొలగించారు. మండలంలోని ఎత్తం గ్రామ శివారు నుంచి నర్సాయపల్లి శివారు రైతుల పొలాలకు సాగు నీరు వస్తున్నది. అయితే కాల్వలో ఏపుగా జమ్ముగడ్డి పెరిగి నీళ్లు వెళ్లకుండా తీవ్ర ఇబ్బందిగా మారింది. దీంతో రైతుల పంటలకు నీళ్లు అందక ఎండి పోతున్నాయి. ఈ విషయాన్ని ఆగ్రామ రైతులు మాజీ సింగిల్ విండో చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. రైతుల పరిస్థితిని ఎమ్మెల్యే బీరానికి విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే కాల్వలో పెరిగిన జమ్ముగడ్డిని తొలగించాలని బుచ్చా రెడ్డిని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆదివారం హిటాచీని ఏర్పాటు చేసి కాల్వలో జమ్మును తొలగించారు. రైతులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

చుక్కాయపల్లి బాంబు పేలుడు ఘటనపై బాంబు స్క్వాడ్ బృందం తనిఖీ

కొల్లాపూర్, అక్టోబర్ 22: మండలంలోని చుక్కాయపల్లి మాలగేరిలో పాడుబడ్డ ఇంటి శిథిలాల్లో భారీ పేలుడు విస్ఫోటనానికి అదే గ్రామానికి మహాంకాళి పెద్దసూ గూరి(55) మృతిచెందాడు. దీంతో ఆదివారం జిల్లా కేంద్రం నుంచి వచ్చిన బాంబు స్క్వాడ్ బృందం ఘటనా స్థలానికి చేరుకుంది. ఆ ప్రాంతంలో పేలుడు పదార్థాల కోసం క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి ఆనవాళ్లు దొర క్కపోవడంతో ఘటనాస్థలంలో మట్టిని సేకరించారు. దేహానికి ఎక్కడైతే గాయాలయ్యాయో ఆ భాగంలో కొంత శరీర అవయవాన్ని ఫోరెన్సిక్ ల్యాబొరేటరీకి పంపించి నట్లు పోలీసులు తెలిపారు. అయితే ఘటనా స్థలంలో పేలిందా ఎలాంటి బాంబో నివేదికలో తేలుతుందని పేర్కొన్నారు. నివేదిక ఆధారంగా దర్యాప్తు చేపడుతామని తెలిపారు.